


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 31 డిసెంబర్ 2025 7 పేజీలు


### అంగన్వాడి పిల్లలకు
# నాణ్యమైన పోషకాహారం అందించాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ నిల్వ ఉంచిన కోడిగుడ్ల నాణ్యత, భద్రతా ప్రమాణాల పై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి హాజరైన చిన్నారులతో కలిసి రైమ్స్ పాడిస్తూ, వారి విద్యా ప్రమాణాలు, అభివృద్ధి స్థితిగతులపై ఆరా తీశారు. చిన్నారులతో మమేకమై వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందించే పోషకాహారం నాణ్యంగా ఉండాలని, పిల్లల



శారీరక-మానసిక అభివృద్ధికి ఉపయుక్తంగా కార్యకలాపాలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం పై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా, కిటికీలు, తలుపులు దెబ్బతిన్న స్థితిలో ఉన్నాయని గుర్తించిన ఆయన, వాటి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చిన్నారుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలు సురక్షితంగా, పరిశుభ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని (మిగతా 2లో)



### ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా
# సన్నద్ధం కావాలి
### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**




మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్, ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాలను కలెక్టర్ మంగళవారం వేర్వేరుగా సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కమిషనర్లు, ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన (మిగతా 2లో)

### నిజామాబాద్ పట్టణంలో భారీ
# అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### - రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పట్టణంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ప్రభుత్వం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో రూ.6 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక వాటర్ ట్యాంకుల పనులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని కేకే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, నిజామాబాద్ పట్టణంలో వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకుని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందుచూపుతో నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంతగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని(మిగతా 2లో)



### నిజామాబాద్ జిల్లా
# నూతన కలెక్టర్‌గా త్రిపాఠీ
### - ప్రస్తుత కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి బదిలీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.కాగా.. నూతన కలెక్టర్‌గా ఇలా త్రిపాఠీ నియమితులయ్యారు. 2017 బ్యాచ్‌కు చెందిన ఆమె ప్రస్తుతం నల్గొండ జిల్లా కలెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. వినయ్ కృష్ణారెడ్డి జీహెచ్‌ఎంసీ పరిధిలోని మల్కాజ్‌గిరి, ఎల్‌బీనగర్, ఉప్పల్ జోన్లకు అడిషనల్ కమిషనర్‌గా నియమించారు.







# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ఫర్టిలైజర్ షాప్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ (మిగతా 2లో)

# భక్తులతో కిటకిటలాడిన తెలంగాణ తిరుమల తిరుపతి

**సూర్య,బీర్కూర్**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం బీర్కూర్ మండలంలోని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాన్ని ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా పూజలను నిర్వహించారు. భక్తుల



కొంగు బంగారంగా పిలిచే తిరుమల వెంకటేశ్వరునికి ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ పరిసరాలు దైవనామస్మరణలో మారుమోగింది. మాజీ



డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి,శంబురెడ్డి, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అప్పారావు, దేవి సింగ్ ఆలయ కమిటీ మేనేజర్ విట్టల్ తదితరులు ఉన్నారు.




## సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో మంగళవారం సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్‌ను ఎస్ఐ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా పని చేస్తుందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులదేనని పోలీసు శాఖ–మీడియా మధ్య సమన్వయం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ నర్సింలు,పోలీసు సిబ్బంది పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణను చేయడం జరిగింది

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు.

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు సీతలే రమేష్ తెలిపారు. మంగళవారం జరిగిన కంటి పరీక్షలలో 36 మంది కి ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరిగిందని 6 గురుని మెరుగైన సేవల కొరకు బోధన లయన్స్ హాస్పిటల్ కు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే ఉచిత కంటి పరీక్షలను బీర్కూర్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, వైద్య సహాయకుడు సతీష్ తదితరులు ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాపాయం: ఎస్ఐ

**సూర్య రాజంపేట**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని రాజంపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు ప్రజలను కోరారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. నూతన సంవత్సరాన్ని సురక్షితంగా ప్రారంభించాలన్నారు. రాజంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం బ్రహ్మకుమారిస్ విశ్వవిద్యాలయం కామారెడ్డి కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరపు క్యాలెండర్లను గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను బ్రహ్మకుమారి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, వార్డు సభ్యులు హరి, బుచ్చయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది సిద్ధిరాములు, బ్రహ్మకుమారీలు ఉన్నారు

## సిమెంట్ బెంచ్ లా వితరణ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామం లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఐదు సిమెంట్ బెంచ్ లను గ్రామంలోని వివిధ కూడళ్లలో అనగా పెన్షనర్స్ ని దృష్టిలో పెట్టుకొని పోస్ట్ ఆఫీస్ వద్ద ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని హాస్పిటల్ ముందు బస్టాండ్ లో రామ్ మందిర్ బస్టాండ్ వద్ద పోచమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, సీని యర్ సిటిజన్, అసోసియేషన్ అధ్యక్షులు, వీడిసి అధ్యక్షులు ఇతర కార్యవర్గ సభ్యులు గ్రామ సెక్రెటరీ జూనియర్ అసిస్టెంట్ వార్డు సభ్యుల సమక్షంలో గ్రామ ప్రజలకు అంకితం చేయడమైనది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామరాజు గౌడ్,ఉప సర్పంచ్ స్వామినాథన్,అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు మనోహర్,కార్యదర్శి మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు వడ్డెన్న వీడిసి అధ్యక్షులు కొండ అశోక్,హనుమంతు గారు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులైన రామచందర్,రాజేందర్,నరసయ్య సాయన్న రాజేశ్వర్ గ్రామ ప్రముఖులు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు సెక్రెటరీ రేణుక పాల్గొన్నారు.

## ప్రజలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### - రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్

**సూర్య,లింగంపేట్**



రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకొని ఉండాలని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు.మంగళవారం లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాల న్నారు.దళితులను అంటరాని వారిగా చూడవద్దు దూషించ వద్దన్నారు. అలాంటివి జరిగితే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించే హక్కు రాజంగ్యం కల్పించిందని పౌర హక్కుల పై అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ముల రమేష్,కానిస్టేబుల్ బన్సీలాల్, పంచాయతీ కార్యదర్శి బాలమణి,జిపిఓ సుధా, గ్రామస్తులు,మహిళలు,పాల్గొన్నారు.

## ఏఐబీఎస్ ఉపాధ్యక్షులుగా తుక్కాజీ

**సూర్య, భీంగల్**



ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంఉపాధ్యక్షులుగా భీంగల్ కు చెందిన రామావత్ తుక్కాజీ నాయక్ ఎంపికయ్యారు. మంగళవారం నిజామాబాదు జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం లో తుక్కాజీ నాయక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్ అందజేశారు. జిల్లా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షులు గా ఎన్నికైన తుక్కాజీ నాయక్ ను పూల మాల, శాలువా తో సత్కరించారు. తన ఎన్నికకు కృషి చేసిన బంజారా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైన నిధులు సమకూర్చి, మరమ్మత్తుల పనులను ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు.

కలెక్టర్ వెంట డి డబ్ల్యు ఓ ప్రమీల, తహసిల్దార్ రేణుక, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్, డి ఆర్ డి ఓ సురేందర్, తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

(మొదటి పేజి తరువాయి)

నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక , AEO రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పట్టణంలో భారీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజి తరువాయి)

స్పష్టం చేశారు."ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నీరు ప్రజల ప్రాథమిక హక్కు. వేసవి కాలంలో ఒక్క ఇంట్లోనూ నీటి ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో ఈ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం" అని షబ్బీర్ అలీ అన్నారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలోని పలు ప్రాంతాల్లో సంవత్సరాలుగా ఉన్న నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ఆటోనగర్ ప్రాంతంలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో 16 లక్షల లీటర్ల సామర్థ్యం గల భారీ వాటర్ ట్యాంకును నిర్మించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆటోనగర్‌తో పాటు పరిసర కాలనీలకు నిరంతర నీటి సరఫరా సాధ్యమవుతుందని అధికారులు వివరించారు. అలాగే సైలని నగర్‌లో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల సామర్థ్యం గల మరో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ట్యాంక్ వల్ల ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు.ఇదే విధంగా మదీనా ఈద్గా సమీపంలో రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో 9 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఈ ట్యాంక్ ద్వారా మదీనా ఈద్గా పరిసర కాలనీల ప్రజలకు నిరంతర, సమృద్ధి నీటి సరఫరా అందనుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడమే మా విధానం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

(మొదటి పేజి తరువాయి)

అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు.ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ శైలజ, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గంగాధర్, భీంగల్ తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంకం..

### - ముగ్గురిపై కేసు..రిమాండ్

**సూర్య , నాగిరెడ్డిపేట్,**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా విధి నిర్వహణలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులపై నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల్లో భాగంగా మండలంలోని మెల్లకుంట తండా ఉపసర్పంచ్ ను ఎన్నుకునే క్రమంలో పోలింగ్ బూత్ వద్ద మహాదేవునిగడ్డ తాండ కు చెందిన గ్రామస్థులు ఆందోళనకు దిగగా పోలింగ్ బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని.వారి విధులకు ఆటంకం కలిగించి పోలీస్ సిబ్బంది పై దాడి చెయ్యడంతో మహాదేవునిగడ్డ తాండ కు చెందిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మంగళవారం ముగ్గురిని నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్, తెలిపారు.

# పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

వండ్రికల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ తనిఖీ చేసి అసహనం వ్యక్తం చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.గాంధారి మండలం వండ్రికల్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వరండాలో కూర్చోబెట్టి తరగతులు నిర్వహిస్తున్న విధానం పై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తగిన తరగతి గదుల్లోనే





బోధన జరగాలని స్పష్టం చేశారు.అలాగే పాఠశాల ఆవరణ చుట్టూ చెత్తా చెదారం పేరుకు పోయి ఉండటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న వంట గదిని కలెక్టర్ పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి హెచ్ఎం నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డిఇఓకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.శానిటేషన్ లో నిర్లక్ష్యం వహించిన పంచాయితి సెక్రటరి వెంకటాచారి కి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ అధికారి మురళీ నీ కలెక్టర్ ఆదేశించారు.ప్రైమరీ స్కూల్ లో అందించిన ఫ్రీ స్కూల్ కిట్ మెటీరియల్ చిన్నారులకు అందుబాటులో ఉంచాలని , అన్ని ప్రైమరీ స్కూల్ లో ఫ్రీ స్కూల్ కిట్ చిన్నారులకు ఉపయోగపడేలా ఉపయోగించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, deo రాజు, డి ఆర్ డి ఓ సురేందర్, డిపిఓ మురళి, తహసిల్దార్ రేణుక, ఎంపీడీవో సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పీట పూజ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల మోతే గ్రామంలో మంగళవారం రోజున అయ్యప్ప పీటపూజను శృంగారం సంతోష్ తన ఇంట్లో నిర్వహించారు. అయ్యప్ప గురుస్వామి చరణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగింది .గురుస్వామి చరణ్ స్వామివారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి, అనంతరం ఘనంగా పీటపూజ నిర్వహించారు.అయ్యప్ప నామస్మరణతో వీధి మార్మోగింది. బంధుమిత్రులు మాలాధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.అయ్యప్ప భక్తులు భక్తి పాటలకు నృత్య లు చేశారు.అనంతరం రమ్య సంతోష్ దంపతులు గురుస్వామి చరణ్ ను ఘనంగా శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయకట్టు రైతులకు చెరువు నుండి నీటి విడుదల

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ పెద్ద చెరువు నుండి మంగళవారం ఆయకట్టు రైతుల కోసం సాగునీటిని గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్ ఇరిగేషన్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి పంటకు సంబంధించి తూకాలను త్వరగా పోసుకోవాలని, చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతుల పంటలకు నిరంధిం చడం జరుగుతుందని, ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ ఆనందం, ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, వార్డు సభ్యుడు యశ్వంత్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులలో సోకే వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం


**సూర్య- బిక్కనూర్**



పశువులలో సోకే వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని మండల పశు వైద్యాధికారి దేవేందర్ చెప్పారు. మంగళవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గొర్రెలు మేకలలో నట్టల వలన ఎదుగుదల ఉండదని, నట్టల నివారణ మందు పంపిణీ ద్వారా గొర్రెలు మేకలు ఆరోగ్యంగా ఉంటాయని చెప్పారు. ఈ సందర్భంగా 3500 గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు రాధా నర్సింలు, రాధా పద్మావతి, నాలుక రాకేష్, నట్ట లింగం, మాధవ రెడ్డి, నడిపి శ్యామల, శ్రీనివాస్, సుగుణ, వసంత, అనిల్, పశు వైద్య సిబ్బంది మోహిన్, మహేష్ గౌడ్, ప్రదీప్, గొర్ల పెంపకం దారులు వంకాయల లింగం, గుమ్ముల స్వామి, భూపాల్,కొమురయ్య తదితరులు ఉన్నారు

## ఘనంగా వైకుంఠ ఏకాదశి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉదయాన్నే వేకువ జామున ఆలయాలకు చేరుకుని ఉత్తర ద్వారా దర్శనాన్ని చేసుకున్నారు. ఏకాదశి శ్రీమహావిష్ణువు ప్రీతికరమైన రోజు అని పండితులు భక్తులకు ఏకాదశి పండుగ విశిష్టతను తెలియచెప్పారు. మండలంలోని గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పురోహితులు ప్రత్యేక పూజలు చేస్తూ పర్వదినం విశిష్ట తను తెలియజేస్తూ మహావిష్ణువు ముక్కోటి దేవతలతో భూలోకానికి విచ్చేసి భక్తులను అనుగ్రహిస్తారని ఈ రోజంతా ఉపవాసం ఉంటూ దైవ జ్ఞానంలో గడపాలని తెలిపారు. పండుగను పురస్కరించుకొని ఆలయంలోని భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**సూర్యవేల్పూర్**



ఈరోజు వేల్పూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మరియు వాడి గ్రామంలోగొర్రెలకు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగిందని ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికా డాక్టర్ సంతోష్ రెడ్డి గారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నూతల కృష్ణారెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి పాల్గొన్నారు. వాడి ఉప సర్పంచ్ గోలి లింబాద్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధికారి డాక్టర్ సంతోష్ రెడ్డి గారు గొర్రె మేకల పెంపకదారులకు మూడు నెలలకు ఒకసారి నట్టల మందులు తప్పకుండా త్రాగించుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పి సురేష్ గంగాధర్, దయానంద్ అబ్దుల్ జావిద్ గోపాలమిత్ర పాల్గొన్నారు.

## పిఆర్టియు మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మండల శాఖ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు మండల అధ్యక్షులు తాళ్ల సోమలింగం గౌడ్ తెలిపారు.మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు చేతులమీదుగా క్యాలెండర్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. మండలం జిల్లా రాష్ట్రంలో ఉన్నటు వంటి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,నవీపేట్ మండల అధ్యక్షులు భూమయ్య,మండల అసోసియేట్ అధ్యక్షులు తాహేర్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు అపర్ణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సునీల్,కృష్ణ, సాయిబాబా,నాందేవ్,శంకర్, మండల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన గుడిసె పెంటవ్వ ఇటీవల అనారోగ్యానికి గురై శాస్త్ర చికిత్సలు చేయించుకోని, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా,CMRF నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మంగళవారం బాధితురాలికి పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాద గౌడ్ నాయకులు ఉన్నారు

## డిగ్రీ ఫలితాలు విడుదల

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాల (స్వయం ప్రతిపత్తి) మంగళవారం డిగ్రీ 1,3 మరియు 5 రెగ్యులర్ మరియు 2,4 సెమిస్టర్ బ్యాక్ లాగ్ ఫలితాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విజయ్ కుమార్, తెలంగాణ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి సంపత్ కుమార్ విడుదల చేసినట్టు కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఎన్. రాములు,ఏ.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కామారెడ్డి వాస్తవ్యులు ఏవి మాధవాచారి మంగళవారం రూ.5,116 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాధవాచారికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు భక్తులు సహకరించాలని వారు కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వార్డు సభ్యులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఒకటవ వార్డు సభ్యుడు పంచాక్షరీ, మూడవ వార్డ్ సభ్యురాలు సిద్దవ్వ కనకరాజు, నాల్గవ వార్డ్ సభ్యురాలు కమ్మరి సుజాత ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు లింబాద్రి, మాజీ సొసైటీ చైర్మన్ గంగాల భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,నాయకులు నీల ఆంజనేయులు, రాజబాబు గౌడ్, కర్నాల శ్రీనివాస్, మద్దూరి రవి, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత ఈదుగా-బోధన్ రోడ్‌లో నూతన ఈద్గా ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పట్టణంలోని పాత ఈదుగా–బోధన్ రోడ్ ప్రాంతంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఈద్గా ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈద్గా ను ప్రారంభించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రసంగిస్తూ, ఈద్గా అనేది ముస్లిం సమాజానికి పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా సామాజిక సౌహార్దం, ఐక్యత కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాత ఈదుగా ప్రాంతంలో మౌలిక వసతుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల మేరకు



ప్రభుత్వం రూ.10 లక్షల నిధులను మంజూరు చేసి ఈ నూతన ఈద్గా నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. రంజాన్, బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగల సందర్భంగా వేలాది మంది భక్తులు సౌకర్యవంతంగా నమాజ్ నిర్వహించుకునేలా విశాల ప్రాంగణం, అవసరమైన మౌలిక సదుపాయాలతో ఈద్గా నిర్మించబడిందని తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్నదని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసం, సహకారంతోనే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమవుతాయని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా నిజామాబాద్ పట్టణ అభివృద్ధికి, ముఖ్యంగా మైనారిటీ ప్రాం తాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మైనారిటీ నాయకులు, మత పెద్ద లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. చివరగా ఈద్గా నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు ముస్లిం సమాజ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## 1100 కే దహన సంస్కారాలు సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి

**సూర్య కామారెడ్డి**

పల్వంచ మండలంలోని ఫరీద్ పేట సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి తన మానవతా దృక్పథాన్ని చాటు కున్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీ జీడిపల్లి నర్సింహారెడ్డి , ఉప సర్పంచ్ బాలా గౌడ్ వార్డు సభ్యులు అందరూ కలిసి ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నారు.గ్రామంలోని పేదలకు నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ప్రజలు హర్షించదగ్గ ఆలోచ నను ఈరోజు గ్రామ పంచాయతీ లో మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించి ఒక చారిత్రాత్మక, మానవతా నిర్ణయం తీసుకోబడింది.మన గ్రామంలో ఎవరికైనా దహన ఖర్చులు భరించలేని పరిస్థితి ఉంటే, వారు కేవలం 1,100 గ్రామ పంచాయతీ వద్ద చెల్లించి రశీదు పొందవచ్చు మిగిలిన మొత్తం ఖర్చులు పూర్తిగా గ్రామ పంచాయతీ భరిస్తుంది, ఇలా ప్రతి కుటుంబానికి గౌరవం మరియు సహాయం అందించబడుతుంది.ఈ మానవతా, ప్రజాప్రధాన నిర్ణయం తీసుకున్న సర్పంచ్ శ్రీ జీడిపల్లి నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ బాలగౌడ్ పాలకవర్గ సభ్యులందరికీ గ్రామ పెద్దలు కుల సంఘాల పెద్దలు గ్రామంలోని యువత మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం డీకంపల్లి గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధి కారులు మాట్లాడుతూ తడి–పొడి విధానం ద్వారా యాజమాన్యం,నేరుగా వరి విత్తడం,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి పద్ధతులను వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వలన పెట్టుబడి తగ్గడమే కాకుండా, కూలీల ఖర్చు సుమారు ఎనిమిది వేల రూపా యల వరకూ ఆదా అవుతుందని ,సాగు సమయం తగ్గిపోతుందని పేర్కొన్నా రు.అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, చీడపీడల నివారణ సులభతరం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నయ్య, ఉపసర్పంచ్ రాజేందర్,ట్రైనర్ వీరస్వామి,డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ సుస్మిత,కమ్యూనిటీ ఫెసిలిటేటర్, మధు,రాజేష్,లీడ్ ఫార్మర్స్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సేవ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గణేష్ నాయక్

**సూర్య రెంజల్**



ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాజీ సర్పంచ్ జాదవ్ గణేష్ నాయక్ కు నియమకం చేసినట్లు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బాబు రామ్ నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కేం ద్రంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశా న్ని నిర్వహించడం జరిగిందని, అందులో జిల్లా ప్రధాన కార్యదర్శి పోస్టు ఖాళీ ఉండడంతో రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట తండా కు చెందిన గణేష్ నాయక్ గతంలో రెండు మూడు సార్లు మండల అధ్యక్షుడుగా పదవి బాధ్యత లను చేపట్టారని, బంజారా జాతికి సేవ చేసిన వాటిని గుర్తించి జిల్లా ప్రధా న కార్యదర్శిగా నియమకాన్ని చేసినట్లు జాతీయ ఉపాధ్యక్షులు బాదావత్ తార చంద్ నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షులు బుక్య చంద్రు నాయక్ గారి చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో నిజాంబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మూడ్ తార చందనా యక్, దేగావత్ దూప్ సింగ్ నాయక్, జాదవ్ ప్రవీణ్ నాయక్, బోధన్ మండల అధ్యక్షులు విశ్వనాథ్ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మండల విభాగం యువజన అధ్యక్షులు కొర్ర బంతిలా నాయక్, బెల్లాల్ సర్పంచ్ రామావత్ రాజు నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అక్రిడేషన్ల రెన్యూవల్

**- రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సమాచార ప్రజా సంబంధాల విభాగం పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసిన ప్రస్తుత రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు వ్యవధిని రెండు (2) నెలల పాటు పొడిగించినట్లు జిల్లా పౌర సంబంధాల అధికారిణి బి.తిరుమల డి పి ఆర్ ఓ తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో, వర్కింగ్ జర్నలిస్టులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు, అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు వ్యవధిని జనవరి ఒకటి 2026 నుండి 28 ఫిబ్రవరి2026 వరకు రెండు నెలలు పొడిగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక గారు మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.అర్హులైన జిల్లా మీడియా మిత్రులు రేపు బుధవారం తేది:31 12.2025 మధ్యాహ్నం 2.00 గంటలకు డిపిఆర్ఓ కార్యాలయంలో తమ అక్రెడిటేషన్ కార్డుల పై స్టిక్కర్లను వేయించుకోగలరని తెలియజేయనైనది.

## ఘనంగా అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో అయ్యప్ప ఆలయ 36వ మండల పూజ కుంబాభిషేకం సందర్భంగా కేరళ సింగారి మేళంతో మంగళవారం అయ్యప్ప ఆలయం నుండి సిరిసిల్ల రోడ్డు, సుభాష్ రోడ్, తిలక్ రోడ్, జేపిఎన్ రోడ్డు మీదుగా ఆభరణాలు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు మహిళలు చిన్నారులు నృత్యాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆభరణాల ఊరేగింపులో మొదటి పెట్టెను నూకల ఉదయ్, రెండవ పెట్టెను జొన్నల ప్రసాద్, వెంకటేశం ఆభరణాలను ఎత్తుకొని ఆలయం వరకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నస్కంటి శ్రీనివాస్, కార్యనిర్వహణ అధ్యక్షుడు పట్నం రమేష్, కార్యదర్శి గోనే శ్రీనివాస్, అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు రాజేందర్, కుంభాల రవి యాదవ్, అయ్యప్ప స్వాములు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టాల నివారణ టీకాలు పంపిణీ

**సూర్య మాక్లూర్**



మండలంలోని కొత్తపల్లి,చిక్లీ, గుంజీలి గ్రామలలో పశువైద్య,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు,మేకలకు నట్టాల వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ఉమామ సహేర్,డాక్టర్ కిరణ్ దేశ్పాండే మాట్లాడుతూ తప్పకుండా ఈ టీకాలను వినియోగించుకోవాలని తెలిపారు. నట్టాల వ్యాధి నివారణకు టీకాలు ఎంతో ఉపయోగపడతాయని,అలాగే ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ టీకాలను వినియోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సర్పంచ్ వేములపల్లి రత్నకుమారి,భరత్,ఉపసర్పంచ్ హనుమంత్,చిక్లీ సర్పంచ్ భూమయ్యా,ఉపసర్పంచ్ సతీష్,గుంజీలి సర్పంచ్ గోపు గోపి,ఉపసర్పంచ్ సుమన్,పశువైద్య సిబ్బంది వినీత,కళ్యాణి,అహ్మద్ పాషా, శ్యామల,గంగాధర్,పుష్ప,సికిందర్,గోపాల మిత్ర సుధీర్, పాల్గొన్నారు.

## రహదారి భద్రత పై విస్తృత తనిఖీలు

**- విద్యార్థులను ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోరాదు**

**-రవాణా శాఖ అధికారులు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సవాడ, పిట్లం, తాడ్వాయి, కామారెడ్డి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి, సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు వాటిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన వాహనాలలో ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని, అలాగే రహదారి భద్రతా నియమాలు పాటించేలా రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సెంట్రల్ గవర్నమెంట్ సెంట్రల్ స్టాండింగ్ కౌన్సిల్ కు సన్మానం

**సూర్య ఇందూర్**




నూతనంగా నియామకమైన సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులకు ఈరోజు బార్ అసోసియేషన్, స్టేట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు సాయి రెడ్డి, జిపి సుదర్శన్ మాట్లాడుతూ ఒకేసారి నిజామాబాద్ బార్ నుండి ఆరుగురికి అవకాశం కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి స్థానాలో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం నియామకమైన సభ్యులు సాయిరెడ్డి,బండారి. కృష్ణానంద్, ఆకుల సురేష్, మల్లెపూల జగన్మోహన్ గౌడ్, దయావర్ నాగేష్ పదేగేల వెంకటేష్ ను శాలువాలతో సత్కరించి మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ కార్యదర్శి మాణిక్ రాజ్, నారాయణ దాస్, సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, రమాదేవి,ప్రవీణ, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన సర్పంచ్

**సూర్య రెంజల్**



మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకై ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందించడం జరుగుతుందని సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్ అన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామ పెద్ద చెరువులో మంగళవారం చేప పిల్లలను సర్పంచ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మత్సకారులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకై ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో సంక్షే మ పథకాలతో పాటు కుల సంఘాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నితిన్, గంగ పుత్ర సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్య బీర్కూర్**



బీర్కూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్య ంలో మంగళవారం గ్రామ సర్పంచ్ ధర్మతేజ చేతుల మీదుగా ఇంది రమ్మ చీరలను పంపిణీ చేశారు. గతంలోనే చీరల పంపిణీ జరిగిన ఎన్నికల కోడ్ రావడంతో మిగిలిన లబ్ధిదారులకు మంగళవారం పంపిణి చేశారు. ఉప సర్పంచ్ పరమేష్, వార్డు సభ్యులు మహేష్, ఐకెపి సిసి భూమయ్య, నాగమణి, హేమావతి తదితరులు ఉన్నారు.

# ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న ప్రముఖ వ్యాపారవేత్తలు, నాయకులు

## - వేణుగోపాల స్వామి ఆలయం కు ఉత్తర ద్వారం,వద్ద భక్తుల రద్దీ

సూర్య ఎల్లారెడ్డి

ఈ ఏడాది చివర మంగళవారం పుష్య మాసంలో వచ్చిన ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కొలువుదీరిన, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం వద్ద వైకుంఠ ఏకాదశి సందర్భంగా,భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉదయం నాలుగు గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వామివారు భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనమిచ్చారు. సిద్ధి వంశీయుల పరివారం ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని పునీతులయ్యారు. ముక్కోటి ఏకాదశి ప్రాముఖ్యత ను తెలియజేసిన వేద పండితులు భుజంగరావు ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున శ్రీ విష్ణుమూర్తి ని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుంటే అనంతమైన పుణ్యఫలం దక్కుతుంది. ఉత్తర దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంటుంది. అన్నింటికంటే మించి



ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము అంటారు. ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. అని అన్నారు ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి మనకు దర్శనమిస్తాడు.. . స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞని చ్చారు. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం.అని అన్నారు అందుకే ఉత్తర దిశ కు ఇంత ప్రాముఖ్యం కలదన్నారు, ఇంతగా విశేషత ఈ పండుగకు ఉందనీ.పలువురు వ్యాపారవేత్తలు నాయి కోటి రవీందర్ అప్ప దంపతులు, ఆర్ గొండ వెంకట్రాజయ్య గుప్త దంపతులు , మాజీ ఎంపీపీ చెన్న లక్ష్మణ్ గుప్తా దంపతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ధ్వజస్తంభం వద్ద దీపా లు వెలిగించి కొబ్బరికాయలు కొట్టి వేణుగోపాల స్వామిని దర్శించుకుని ప్రదక్షిణలు నిర్వహించారు అనంతరం ఆలయ ధర్మకర్త సిద్ధి వంశీయుల పరివారం మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా వారు తెలిపారు





# శ్రీ నృసింహుని దర్శించుకున్న భక్తజనం

సూర్య భీంగల్



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నృసింహుని గ్రామాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి ని ఉత్తర ద్వారా దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేశారు. పురాతన గ్రామాలయంలో కొలువైన శ్రీ లక్ష్మీ నృసింహులను దర్శించుకునేందుకు ఉదయం 4 గంటల నుండి భక్తులు బారులు తీరారు. ఉత్తరద్వార దర్శనం సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి ని దర్శించుకున్నారు. భజన కార్యక్రమాలు, భక్తి ప్రోగ్రాం లు ఏర్పాటు చేశారు.

### నేడు అన్నప్రసాదం వితరణ

వైకుంఠ ఏకాదశి మరుసటి రోజు భక్తులకు నంబి విజయసారథి, విజయ సారథి, నంబి వాసు దేవా చార్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయనున్నారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించేందుకు రావాలని అర్చకులు కోరారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

## - ఎస్సై భార్గవ్ గౌడ్

సూర్య , నాగిరెడ్డి పేట్



పర్యావరణానికి తీవ్రమైన విపత్తుగా మారిన చైనా మాంజా మండలంలో విక్రయాలు, వినియోగంపై పూర్తిస్థాయిలో నిషేధం అమలు చేస్తున్నామని స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. సంక్రాంతి నేపథ్యంలో చైనా మాంజాను విక్రయించే దుకాణాల,పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చైనా మాంజాను విక్రయించడం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం నేరమన్నారు. మండల పరిధిలో ఎవరైనా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# న్యూ ఇయర్ పేరిట న్యూసెన్స్ చేయవద్దు

## - ఎస్సై

సూర్య- బిక్కనూర్



పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ న్యూ ఇయర్ పేరిట న్యూసెన్స్ చేయవద్దని, ఎస్సై ఆంజనేయులు చెప్పారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా, సురక్షితంగా ప్రారంభించాలనీ అనవసర సమస్యలతో ప్రారంభించవద్దని ప్రజలకు సూచించాడు. నేటి నుండి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పట్రోలింగ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి, సీటుబెల్ట్ వినియోగించి, మద్యం సేవించి వాహనాలు నడపకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉన్నదని ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# అడవి లింగాల్ గ్రామంలో పౌర హక్కుల సమావేశం

## - సర్పంచ్ సంతోష్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలంలోని, అడవిలింగాల గ్రామంలో మంగళవారం ఎల్లారెడ్డి తహశీల్దార్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన పౌర హక్కుల సమావేశం నిర్వహించారు అందులో భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీలకు కల్పించిన హక్కుల గురించి అవగాహన కల్పించారు ప్రతి పౌరుడు బాధ్యత రహితంగా ఉండాలని ప్రతి ఒక్కరికి గౌరవంగా బాధ్యతగా ఉంటూ మన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ సమావేశంలో స్థానిక గిర్ధవర్ అన్నం శ్రీనివాసులు సోషల్ వెల్ఫేర్ వార్డెన్ హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ రెడ్డి స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్, మంగలి సంతోష్ ఉప సర్పంచ్, సామాజిక కార్యకర్త అబ్దుల్ రజాక్, నాయకులు పోలీస్ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రజలు ఈ సమావేశంలో పాల్గొన్నాను.

# మరణించిన సిబ్బంది కుటుంబానికి ఎస్.బి.ఐ బ్యాంక్ ద్వారా వచ్చిన కోటి రూపాయల చెక్ పంపిణి చేసిన పోలీస్ కమిషనర్

సూర్య ఇందూర్




క్రీస్తు శేషులు ఎంపల్లి ప్రమోద్ కుమార్, కానిస్టేబుల్ 1923, సి.సి.ఎస్. పోలీస్ స్టేషన్ విధి నిర్వాహణలో మరణించడం జరిగింది. పోలీస్ సాలరీ ప్యాకేజ్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సురెన్స్ క్లెయిమ్ రూపంలో గల చెక్కు ర 1,00,00,000/- ( కోటి రూపాయల ) చెక్కును మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య చేతుల మీదుగా కీ శే ఎంపల్లి ప్రమోద్ కుమార్ సతీమణి ప్రణిత కి చెక్కును అందజేయడం జరిగినది.ఈ సందర్భంలో అసిస్టెంటు జనరల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) సి.హెచ్.రవి కిరణ్ , రీజినల్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) కె. మహేశ్వర్, చీఫ్ మేనేజర్ ( ఎస్.బి.ఐ ) ఎన్.ఎన్.వి. సోమేశ్వర్ రావు , ఎస్.బి.ఐ గంగాస్థాన్ బ్రాంచ్ మేనేజర్ ఎన్. విద్య , నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు హజరుకావడం జరిగినది.

# క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయించిన వార్డ్ మెంబర్

సూర్య- బిక్కనూర్



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ 13వ వార్డు సభ్యుడు హౌజి కరణ్ రైసింగ్ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి తన వార్డు పరిధిలో ఉన్న క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం క్రీడాకారులకు ఉపయోగపడేలా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా బిజెపి ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు క్రీడా మైదానాన్ని శుభ్రం చేయించడం పట్ల పార్టీ నాయకులతో పాటు యువకులు వార్డు సభ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైసింగ్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు

# పారిశుధ్య పనులు పరిశీలన

సూర్య లింగంపేట్



లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామంలో మంగళవారం ఎంపీవో మాలహరి,గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ పారిశుధ్య పనులు పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు చేపట్టిన మురికి కాలువల తొలిగింపు పనులను ఎప్పటికప్పు డు చేపట్టాలని వారికి సూచి ంచారు.అనంతరం కన్నాపూర్,జగదాంబ తాండ,శెట్పల్లి సంగారెడ్డి, శెట్ప ల్లి,గ్రామల్లో సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అంగన్వాడీ కేంద్రా న్ని పరిశీలించారు. వీరివెంట పోల్కంపేట్ పంచాయతి కార్యదర్శి అశ్వక్, వివిధ గ్రామాల సర్పంచ్ లు,పంచాయతి కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

సూర్య భీంగల్



భీంగల్ నుండి బాబాపూర్ కు వెళ్ళే మెయిన్ రోడ్ పక్కన గల కోకా షాప్ నందు గుర్తు తెలియని శవం లభ్యమైంది.రాగి శ్రీనివాస్ కమ్మరి పని చేస్తుండగా గత 10 రోజులుగా షాపు మూసివేసి ఉండగా మధ్యాహ్నం సమయంలో షాప్ తెరుచుటకు రాగ ఒక గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 40-45 సం.ల కలిగి ఎరుపు రంగు చొక్కా, బూడిద రంగు పాయింటు, ఆరంజ్ కలర్ టవల్ ధరించి ఉన్నాడనీ ఎస్సై తిరుపతి పేర్కొన్నారు. వ్యక్తి గత 20 రోజులుగా భిక్షాటన చేస్తూ, ఇక్కడిక్కడే ఉండేవాడని షాపు యజమాని అయిన రాగి రాహుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు,ఎవరైనా ఫోటో లోని వ్యక్తిని గురించి తెలిసినచో 8712659 866, ఎస్.ఐ భీంగల్ 8712659766 పిఎస్ నంబర్లకు తెలియజేయాలని కోరారు.

# విద్యావంతులు, నిరుద్యోగ మహిళలకు నైపుణ్యాభివృద్ధి దిశగా మరో ముందడుగు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ పట్టణంలో విద్యావంతులు మరియు నిరుద్యోగ మహిళ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఇనిస్టిట్యూట్ బైతుల్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రంలో త్రైమాసిక ప్రమోషన్ స్కిల్స్ శిక్షణా కోర్సు పథకాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం 4% రిజర్వేషన్ అందించడం ద్వారా మైనార్టీ పిల్లలు ఇంజనీరింగ్ ఎంబీబీఎస్ చదివి డాక్టర్ ఇంజనీర్లు అవుతున్నారు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే నైపుణ్య శిక్షణ ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అందులో భాగంగానే బైతుల్ మాల్ సంస్థ ద్వారా ఉచిత శిక్షణా



కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి రోడ్ నిర్మాణానికి పది లక్షల రూపాయలు, భవన మొదటి అంతస్తు నిర్మాణానికి 25 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా సంస్థ మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో తన సొంత నిధుల నుంచి రెండు లక్షల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మహిళలు, విద్యార్థులకు ఉపాధికి అనుకూలమైన పలు కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, మెహందీ డిజైన్, అడ్వాన్స్డ్ బ్యూటీషియన్ వంటి కోర్సుల్లో నిపుణుల ద్వారా శిక్షణ అందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించేలా మార్గనిర్దేశం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బైతుల్ మాల్ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, శిక్షణార్థులు పాల్గొని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల జీవితాల్లో మార్పుకు ఈ శిక్షణ కేంద్రం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

**సూర్య,భీంగల్**

మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. భీంగల్ మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై ఇతర అధికారులతో సమీక్షలు నిర్వహించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట



కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉన్నందున, పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎలక్షన్ షెడ్యూల్ వెలువడిన నాటి నుండి, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమీక్షా సమావేశాలలో మున్సిపల్ కమిషనర్ శైలజ, భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించాలి

**సూర్య రెంజల్**



గొర్రెలకు మేకలకు ప్రభుత్వ అందిస్తున్నటువంటి నట్టల నివారణ మందులను తప్పనిసరిగా వేయించాలని సర్పంచ్ జ్యోతి కార్తీక్ యాదవ్ అన్నారు. రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో మంగళవారం రైతులకు సంబంధించిన గొర్రెల మేకలకు ప్రభుత్వ అందిస్తున్నటువంటి నట్టల నివారణ మందులను కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామంలో సుమారు గొర్రెలకు 3160 మేకలకు860ఉచితంగా నట్టల నివారణ మందులను అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామాల్లోని లబ్ధిదారులకు అభివృద్ధి మేరకు ఉచితంగా నట్టల నివారణ మందులను అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.పశువులకు ఉచిత గర్భ కోశ చికిత్సల క్యాంపు నిర్వహించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో 5 పశువులకు కృత్రిమ గర్భధారణ, 41 పశువులకు గర్భకోశ చికిత్సలు, 43 పశువులకు సాధారణ చికిత్సలు,38 లేగలకు దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని పశువైద్యాధికారి డాక్టర్ విట్టల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరీముద్దీన్, సొసైటీ అధ్యక్షులు రాజు, జూనియర్ పశు వైద్యాధికారులు నాగరత్నం, గంగరాజు, గోపాలమిత్ర సూపర్వైజర్ సాయి కృష్ణ,పశు వైద్య సిబ్బంది సావిత్రి, యశ్వంత్, భాస్కర, నాయకులు కార్తీక్ యాదవ్, రవి, జీవాల పెంపకం దారులు సాయిలు, మహేష్, ఆనంద్, లింగన్న, రైతులు గోపి,హిమాయత్ బేగ్, ఇమ్రాన్ ఉద్దీన్,శ్రీనివాస్ రెడ్డి, ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా నిర్మించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం గాంధారి మండలంలోని వండ్రికల్ గ్రామం లో ఆయన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాన్ని సద్వినియోగం చేసు కొని లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా వెంటనే ఇంటి నిర్మాణాలు చేప ట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మొరం, ఇటుకలు వంటి నిర్మాణ సామగ్రి ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉందని, ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు దశలవారీగా పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సమయానికి అన్ని గృహాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. వండ్రికల్ గ్రామంలో మొత్తం 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ప్రస్తుతం బేస్మెంట్ స్థాయి వరకు 2 ఇళ్లు, రూఫ్ లెవెల్ వరకు 1 ఇల్లు, స్లాబ్ లెవెల్ వరకు 4 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి.ఈ కార్యక్రమంలో పీడీ విజయపాల్‌రెడ్డి, డీఆర్‌డీఓ సురేందర్, ఎంఆర్ఓ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, మండల స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ డీఈఈ, ఏఈలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్తా ను సన్మానం చేసిన తహసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యపు వీరేశలింగం గుప్తా ను మంగళవారం సాయంత్రం తహసిల్ కార్యాలయం లో తహసిల్దార్ ప్రేమ్ కుమార్ శాలువాతో సన్మానం చేశారు. అనంతరం తాసిల్దార్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారులకు, తన వంతుగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు అభినందించారు, సాధారణ ఎన్నికల నుండి ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వాధికారులకు తన వంతు సహకారాలు అందిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు ప్రభుత్వ అధికారులకే, కాక సామాన్యులకు, సైతం అందుబాటులో ఉంటూ ఆలయాలకు, స్వచ్ఛంద సంస్థలకు, ఎంతో కొంత మేర సహాయ సహకారాలు అందిస్తున్న విషయం తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గిర్ధవార్ శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు సిద్దు. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యాసంగి పంటకు గుత్ప, అల్లీ సాగర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయండి

**- AIKMS జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**

**సూర్య ఇందూర్**



రైతులు యాసంగి పంట కొరకు నీటి విడుదలకై ఎదురుచూస్తున్నారు. వెంటనే గుత్ప అల్లి సాగర్ లిఫ్ట్ ల ద్వారా దాని క్రింద గల ఆయకట్టుకు నీళ్లను విడుదల చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోపాల్ మండల కేంద్రంలో AIKMS ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో భూమయ్య మాట్లాడినారు. ఖరీఫ్ సీజన్ పూర్తయి నెలన్నర రోజులు అవుతుందని, తిరిగి రైతులు యాసంగి పంటకు వరినారు మల్లు పోసుకున్నారని నాటుకు వచ్చిన కొన్ని ప్రాంతాలు నార్లు ముదిరిపోతునయని, చలికి తీవ్రతకు నారు ఎదగడం లేదని వారు అన్నారు. అలీ సాగర్ రాయకట్టు కింద 53,000 వేల ఎకరాలకు గుత్ప ఎత్తిపోతల పథకం కింద 38,000 వేల ఎకరాలకు సాగుకు రైతులు సిద్ధమవుతున్నారని వారన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదల ఆలస్యం చేస్తున్నందున ఈ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు నీటి విడుదలలో మీనమేషాలు లెక్క పెట్టకుండా తక్షణమే అల్లి సాగర్ గుత్ప లిఫ్టుల ద్వారా నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమం లో AIKMS జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న, వాసరి సాయినాథ్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాకారులను ట్రక్ సూట్ వితరణ

**సూర్య , నాగిరెడ్డి పేట్,**



మండలంలోని వాడి గ్రామానికి చెందిన రాష్ట్రస్థాయి క్రీడాకారులకు మంగళవారం మండలంలోని చినూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకురాలు మిరతాయి ట్రక్ సూట్, షూస్ వితరణ చేసి అభినందించారు. గత నెలలో జరిగిన నెట్ బాల్ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించిన ఎ.నందిని, పి. సాకేత్ అనే విద్యార్థులను మీరాతాయి అభినందించారు. ఈ సందర్భంగా మీరాతాయిని వాడి గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

# హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం

**- ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో బోధన్ రోడ్‌లోని నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖుస్రో పాషా కూడా పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధానాలు, హజ్ సమయంలో



పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు. హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం మరియు మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం. శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సహాయ సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.

# పర్యావరణానికి తీవ్ర విపత్తుగా మారిన చైనా మాంజా నిషేధం

**-నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినా వినియోగించినా కఠిన చర్యలు - సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా (సింథటిక్ / నైలాన్ దారం) విక్రయాలు మరియు వినియోగంపై పూర్తిస్థాయి లో నిషేధం అమలు చేస్తున్నామని ఎల్లారెడ్డి సిఐ డి రాజారెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి మండలంలోని మాంజాలు పతంగులు విక్రయించే వారితో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు, రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలు, గోడౌన్లు, మార్కెట్లపై పోలీసు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయార య్యే ఈ చైనా మాంజా పర్యావరణానికి తీవ్రమైన విపత్తుగా మారడంతో పాటు, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నదని తెలిపారు.. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగుర వేసే సమయంలో అనేక పక్షులు, పశువులు, సాధారణ ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర



వాహనాలపై ప్రయాణించే వారు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయ పడిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని ఘటనల్లో చైనా మాంజా ప్రాణాపాయ పరిస్థితులకు కూడా దారితీసిందని తెలిపారు. చైనా మాంజా విక్రయం, కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం నేరమని, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా వినియోగించినా ఏదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 10000 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని సీఐ. డీ రాజారెడ్డి తెలిపారు. నిషేధిత మాంజాను విక్రయించే దుకాణాలపై కేసులు నమోదు చేయడమే కాకుండా, సంబంధిత వ్యాపార లైసెన్సులను కూడా రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు పర్యావరణానికి మరియు ప్రాణాలకు హాని కలిగించని సాధారణ పత్తి దారాన్ని మాత్రమే ఉపయోగించి గాలిపటాలు ఎగురవేయాలని సీఐ డి రాజారెడ్డి తెలిపారు ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఆయన వెంట ఎస్సై బొజ్జ మహేష్ ఉన్నారు

# ఆసుపత్రి సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి

**- ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి**

**నాగిరెడ్డిపేట, సూర్య**

ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది సమయపాలన పాటించాలని, సక్రమంగా విధులు నిర్వహించి రోగులకు వైద్య సేవలు అందించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఆయన మంగళవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే ఓపీ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రికి నిత్యం వస్తున్న రోగుల సంఖ్యను,మందుల సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా అంటూ ఆసుపత్రి వైద్యాధికారి సృజన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందెలా కృషి చేయాలని



ఆయన కోరారు. ప్రతిరోజు సుమారు వందమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారని, ఆసుపత్రిలో మందుల కొరత లేదని వైద్యాధికారి ఆర్డీవో కు వివరించారు. ఆస్పత్రిలో ముగ్గురు స్టాఫ్ నర్స్ లు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం ఒకరే స్టాఫ్ నర్స్ ఉన్నారని, ఆస్పత్రికి సాఫ్ట్ నర్సులను ఏర్పాటు చేయాలని ఆయన ఆర్డీవోకు కోరారు. దీంతో ఆసుపత్రిలో హెడ్ నర్స్ ల నియామకంపై ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆర్డీవో తెలిపారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణంలో నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని, రైతులకు కావాల్సిన ఎరువులను మాత్రమే అందించాలని వారికి బలవంతంగా ఇతర మందులను అంటగట్టొద్దని ఆయన దుకాణం నిర్వాహకులకు ఆదేశించారు. ఆయన వెంట స్థానిక వ్యవసాయ అధికారి సాయి కిరణ్ ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన గుడిసె పెంటవ్వ ఇటీవల అనారోగ్యానికి గురై శాస్త్ర చికిత్సలు చేయించుకోని, ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా,CMRF నుండి మంజూరైన 20వేల రూపాయల చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మంగళవారం బాధితురాలికి పంపిణీ చేశాడు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మేకల రాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యాద గౌడ్ నాయకులు ఉన్నారు

# " మాంజా " కారాదు మరణ శాసనం.!

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణం నందు డి.ఎస్.పి ఆఫీసులో ఏఎస్పీ చైతన్య రెడ్డి కిరాణా షాపు యజమానులతో సమావేశమై డిసెంబర్ 31 రానున్న సంక్రాంతి సెలవుల్లో కిరాణా షాపులలో ఎటువంటి చైనా మాంజాను విక్రయించ కూడదని హెచ్చరించారు, ఈ సందర్భంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా రానున్న నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా చాలామంది యువకులు గాలిపటాలు ఎగరవేస్తూ ఉంటారు. అటువంటి గాలిపటాల దారాల మూలంగా చాలా మంది ప్రమాదాలకు గురి అవుతా ఉన్నారు. అందులో కిరణా షాపు యజమానులు ఈ యొక్క నిషేధించబడినటువంటి చైనా మంజను అమ్ముచున్నారు కావున ఈరోజు కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని కిరాణా షాపు యజమానులకు స్థానిక డిఎస్పీ కార్యాలయం నందు ఏఎస్పీ చైతన్య రెడ్డి ఒక సమావేశము ఏర్పాటు చేసి అందులో ఎవ్వరు కూడా నిషేధించబడిన చైనా మాంజాను అమ్మ కూడదని, కలిగి ఉండకూడదని తెలియపరిచినారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ పోలీస్ స్టేషన్ ను ఏసీపీ రాజావెంకట్ రెడ్డి మంగళవారం వార్షిక తనిఖీలలో సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలు,నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకం భరోసాకలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యలపై, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,స్థానిక ఎస్ఐలు రాజశేఖర్, మొగులయ్య,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

